

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-జడ్చర్ల

మండలంలోని కొడుగల్ గ్రామానికి చెందిన తమ్మళ్ల కమలమ్మకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 15లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అందజేశారు. ఎల్వోసీ కాపీని బాధితురాలు బంధువు అంజనేయులుకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య,నవీన్ రెడ్డి, మూడ డైరెక్టర్స్ ఇంతియాజ్ ఖాన్, శ్రీకాంత్, రఘుపతిరెడ్డి, నాగరాజు,నాగిరెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 5 ఏప్రిల్ 2023

కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులుగా రఘు ఎంపికపట్ల హర్షం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రముఖ విమర్శకులు, పరిశోధకులు డా.ఎస్.రఘు కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులుగా ఎంపిక కావడం పట్ల కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి, పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

డిసెంబర్ చివరినాటికి

కరివెన ద్వారా సాగునీరు

- త్వరలో కరివెన నుంచి టన్నెల్ ద్వారా ఉదండాపూర్ రిజర్వాయర్ వరకు పనుల పరిశీలన
- భవిష్యత్తులో కోయిల్ సాగర్ నుంచి జూరాలకు రివర్స్ పంపింగ్
- మహబూబ్‌నగర్ లో జెడ్పీ సమావేశం
- సీఎం కేసీఆర్ విజన్ కారణంగా తాగునీటి, విద్యుత్ సమస్యలు పూర్తిగా పరిష్కారం
- కేసీఆర్ అర్బన్ ఎకో పార్కు నుంచి మైసమ్మ వరకు జంగిల్ సఫారీ
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్





నవతెలంగాణ - మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి మహబూబ్ నగర్

ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి ఇప్పటికే పుష్కలంగా సాగునీటిని అందిస్తున్నామని... కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల పనులు 80శాతం పూర్తయ్యాయన్నారు. డిసెంబర్ చివరి నాటికి మిగతా పనులను పూర్తి చేసి కరివెన ద్వారా సాగునీటిని అందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశానికి గౌరవ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా పరిధిలోని వివిధ అంశాలపై ఎంపీపీలు,జెడ్పీటీసీలు అధికారులు మాట్లాడారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు... ఇప్పటి వరకు కృష్ణానదికి వరద వచ్చినప్పుడు కోయిల్ సాగర్ ప్రాజెక్టును నింపే అవకాశం ఉండేదని భవిష్యత్తులో కోయిల్ సాగర్ నుంచే జూరాల ప్రాజెక్టుకు రివర్స్ పంపింగ్ చేసే అవకాశం రాబోతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి త్వరలో కరివెన నుంచి టన్నెల్ ద్వారా ఉదండాపూర్ రిజర్వాయర్ వరకు పర్యటించి పనుల పురోగతిని పరిశీలిస్తామని, పనులను వేగవంతం అయ్యేలా చూస్తామన్నారు. ప్రాజెక్టుకు నీళ్ల వస్తే రైతులకు భరోసా వస్తుందని మంత్రి తెలిపారు.గతంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలు అంటేనే తాగునీటి సమస్య తీర్చాలంటూ పోడియం ముందు సభ్యులు చేసే నిరసనలకు నిలయంగా ఉండేవని, కానీ ఇప్పుడు ఒక్కరోజు కూడా తాగునీటి గొడవలే లేవని రాష్ట్రంలో మిషన్ భగీరథ ద్వారా సీఎం కేసీఆర్ దూరం చేశారని... తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తాగునీటి, విద్యుత్ సమస్యలన్నీ తీరాయని ఆయన తెలిపారు. గురుకులాల ఏర్పాటుతో పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించే అవకాశం లభించిందన్నారు. మహబూబ్ నగర్ పట్టణానికి కూతవేటు దూరంలో 25వేల ఎకరాల విస్తీర్ణంలో అటవీ ప్రాంతం ఉండడం ఈ ప్రాంతానికే గొప్ప విషయమన్నారు. కేసీఆర్ అర్బన్ ఎకో పార్కు నుంచి మైసమ్మ వరకు అడవిలో 13 కిలోమీటర్ల మేర జంగిల్ సఫారీ ఏర్పాటు చేస్తామని, గోల్ బంగ్లా వద్ద పర్యాటకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఫతేపూర్ మైసమ్మ దేవాలయం కోసం అటవీ శాఖ నుంచి 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వాలని అందుకు బదులుగా వెంకటాపూర్ గ్రామం వద్ద 20 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీశాఖకు అప్పగిస్తామని మంత్రి తెలిపారు. సామావేశంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రవి నాయక్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, జెడ్పీ సీఈవో జ్యోతి, జిల్లా అధికారులు ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.



కష్టపడి పని చేస్తేనే పార్టీలో గుర్తింపు : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పెద్ద నాయకుడి నుంచి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తే పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని రాష్ట్ర, ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని వల్లభ్ నగర్ కు చెందిన రిటైర్డ్ ఎంఈఓ రాములు, కాంగ్రెస్ నాయకుడు కిషోర్ సహా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు వంద మంది నాయకులు, కార్యకర్తలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కలెక్టరేట్ ఎదుట ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో అధికార పార్టీలో చేరారు. మంత్రివారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నేతలు కార్యకర్తలు ఏ బాధ్యతలు నిర్వర్తించినా అంకితభావం, ఓపికతో ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కష్టపడి పని చేసే వారికి పార్టీ తప్పనిసరిగా గుర్తిస్తుందని తెలిపారు. పార్టీ కోసం ఏం చేస్తున్నామనేది ప్రతి కార్యకర్త గుర్తెరిగి ఉండాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో తుపాకీ గుండ్లకు కూడా ఎదురెళ్లి పోరాటం చేస్తేనే ఈరోజు ఈ స్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. ఎలాంటి వర్గ పోరు లేకుండా ఇతరులపై అసూయ పడకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసే వారికి పార్టీ అండగా ఉంటుందని, కొత్తగా వచ్చిన నేతలను కలుపుకుని పోవాలని నాయకులకు సూచించారు.బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు కిషోర్, సంధ్య శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, నాయకులు గుమాల్ శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ - జడ్చర్ల



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణం లోని 12వ వార్డులో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనుషులు వారికి దృష్టి లోపాలను చూపించుకోవాలని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. అద్దాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇదే కాలనీలోని మైసమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి కాలనీవాసులతో సమావేశం అయ్యారు. ఆలయ ప్రాంగణంలో పూజారి నివాసం ఉంటున్న ఇంటి ముందు నుంచి ఆర్సీసీ వేస్తానని కాల్ నివాసులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్, 12వ వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్, ఏఎంసీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ,మాజీ మండల వైస్ ఎంపీపీ రాములు ,తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు భంగం కలిగించొద్దు: మంత్రి సబితా

వనపర్తి : పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ దేవసేనల తో కలిసి విద్యాశాఖ మంత్రి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల 95 వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనమందరం బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్ ను పకడ్బందీగా అమలు పరచాలని పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,వీడియో కాన్ఫరెన్స్ లో యస్. పి.రక్షిత కే మూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

‘ విద్య,వైద్యం అందించలేని పాలకులెందుకు...? ’

మల్దకల్: విద్య,వైద్యం అందించలేని పాలకులెందుకు...? అని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజీత్ కుమార్ అన్నారు. 19వ రోజుకు చేరిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా మల్దకల్ మండలంలోని మద్దెలబండ, నేతువానిపల్లి,నేతువానిపల్లి తాండ, అడవి రావులచెర్వు ఉలిగేపల్లి, దాసరిపల్లి, బిజ్వారం గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగింది. మద్దెలబండ గ్రామ శివారులోని అక్కడే ఉన్న కూలీ రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..పరిపాలనలో నడిగడ్డ ప్రాంతంలో సరైన విద్య,వైద్యం లేక అనేక రకాలుగా పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని విద్యార్థుల భవిష్యత్ విద్యతోనే ప్రారంభమౌతుందన్నారు.రాబోయే రోజుల్లో గద్వాల ప్రాంతం విద్య,వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కొరకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు నాగేష్, వీరేష్, అవనిశ్రీ, రంగస్వామి, పరశురాముడు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజుముల్లా, కార్యదర్శి తిమ్మప్ప,గోపాల్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ ఉద్యోగ ఉపాధ్యాయుల రాజ్యాంగ హక్కు

మల్దకల్: పాత పింఛన్ ఉద్యోగ ఉపాధ్యాయుల రాజ్యాంగ హక్కు అని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక కేఎల్ఐ క్యాంప్‌లో జిల్లా నీటిపారుదల కార్యాలయంలో టీఎస్ సీపీఎస్ ఈయూ (తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గతంలో సీపీయస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిపిన పోరాటాల ఫలితంగా సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యా యులకు గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్‌వచ్చా యన్నారు.రాబోయే సాధారణ ఎన్నికలలోపు రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దుచేసి పాతపింఛన్‌ను పునరుద్ధరించే విధంగా పోరాటం ఉధృతం చేస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర సహాధ్యక్షుడు విష్ణు, జిల్లా కో-శాధికారి వన్నవాడ రమేష్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షుడు బుచన్న, జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ, మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాష్‌రెడ్డి, ఎల్లస్వామి, పాల్వాయి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

‘ గ్రామాభివృద్ధికి తోడ్పడండి ’

ఉండవల్లి: బూడిదపాడు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే అబ్రహంని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు అన్నారు.మంగళవారం గ్రామాన్ని ఎమ్మెల్యే అబ్రహం సందర్శించారు. గ్రామం లోనూ బీసీ,ఎస్సీ, కమిటీ హాల్లో లేవన్నారు. సీసీ రోడ్ల సమస్య ఉన్నదని వెంటనే అభివృద్ధి చేయాలని వారు కోరారు. స్థానిక ఎమ్మెల్యే అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విరుపాక్షి రెడ్డి ఎంపీటీసీ భరత్ కుమార్ రెడ్డి, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

లీక్‌లపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

కందనూలు : లీక్‌లపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా? అని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కోడిదల రాము అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రశ్నాపత్రాల లీకేజీలు కొనసాగుతున్నాయని యువజన కాంగ్రెస్ ,ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కార్యాలయాలను ముట్టడించి విద్యార్థుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తే ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా కేసులు నమోదు చేయడంతో పాటు నేతలు శివసేనారెడ్డి బల్మూర్ వెంకట్ లను జైలుకు తరలించడం దారుణమన్నారు. రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ నిర్వాకం వల్ల 30 లక్షల మంది విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించవలసిన ప్రభుత్వం వారిని వెనుక వేసుకుని వస్తు విచారణలతో ప్రశ్నించే గొంతుకలను నిర్బంధిస్తున్నారన్నారు. వెంటనే లీకేజీల పై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. లేకపోతే ఆందోళనలు చేస్తామన్నారు.

భూమి సర్వే నెంబర్ సరిచేసి పట్టాదారు పాసు పుస్తకాలివ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భూమి సర్వే నెంబర్ సరిచేసి పట్టాదారు పాసు పుస్తకాలు కొత్తవి ఇవ్వాలని గద్వాల జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు సీపీఐ(ఎం) మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గట్టు మండలం సల్కాపురం,పెంచికలపాడు గ్రామాల రైతులకు 1997-98 సంవత్సరాలలో పెంచికల పాడు శివారు నందు సర్వే నెంబర్ 218లో 25 మంది దళితులకు 44 ఎకరాల భూమికి అసైన్డ్ పట్టాలిచ్చారన్నారు. వీరందరికీ పట్టాదారు పాసు బుక్కులు ఉన్నవి. ఆనాటి నుండి రైతులంతా ఆ భూమిని సాగు చేసు కుంటూ కాస్తులో ఉన్నాయన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రెవెన్యూ అధికారులు ఆ భూమిని సర్వే చేయగా రైతులు సాగు చేస్తున్న భూములు సర్వేనెంబర్ 218 లో లేవని రాయపురం శివారు సర్వే నెంబర్ 87లో గట్టు శివారు సర్వేనెంబర్ 37 లో ఉన్నట్లు గుర్తించి రిపోర్ట్ ఇచ్చారు. సర్వే రిపోర్టు ఇచ్చిన నాటి నుండి రైతులంతా తమ భూముల కు సర్వేనెంబర్ సరిచేసి పట్టాదారు పాసుబుక్కులు కొత్తవి ఇవ్వాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. అధికారుల తప్పిదం వల్ల కొత్త పాసుబుక్కులు లేకపోవడంతో రైతులు ప్రభుత్వం నుండి అందాల్సిన రైతుబంధు లాంటి సహాయం ఏది అందకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వే నెంబర్‌ను సరిచేసి పట్టాదారు పాసుబుక్కులు కొత్తవి ఇవ్వాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) గట్టు మండల కార్యదర్శి ఆంజనేయులు , కేవీపీఎస్ జిల్లా నాయకులు కద్రెప్ప ,సల్కాపురం, పెంచికలపాడు గ్రామాల దళిత రైతులు ఎం నర్సప్ప,బి.తిమ్మప్ప,నరసింహులు, కొల్లు తిమ్మప్ప, ఈదన్న, నరసింహులు తదితరులు ఉన్నారు.

16 వరకు ఆన్‌లైన్ పనులు బంద్

- 17న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు • ఐకేపీ వివోఏలు పిలుపు


నవ తెలంగాణ- మహబూబ్ నగర్



దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ మూడవ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆన్లైన్ పనులు బంద్ చేస్తున్నట్లు తెలంగాణ ఐకేపీ వివోఏలు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మంజుల తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం దగ్గర డీఆర్డీఏ పీడీ యాదయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలు పనిచేస్తున్న వీవోఏలు మహిళల అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. సహాయక సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17000 గ్రామీణ ప్రాంతాలలో వీవోఏలు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మా సేవలను గుర్తించి మాకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో విఫలం అవుతుందని వారు ఆరోపించారు.ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించిన మా సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. అందుకే ప్రభుత్వానికి మా నిరసన తెలిపేందుకు 16 వరకు ఆన్లైన్ పనులు పనులు చేసి 17వ తేదీన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 26 వేల ఫిక్స్‌డ్ జీతం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కే గోపాల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సలేశ్వరం జాతర.. ఓ సాహస యాత్ర


- నేటి నుంచి నల్లమల్లలో లింగమయ్య జాతర



నవతెలంగాణ- అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లింగాల మండలం నల్లమల్లలో దట్టమైన అడవిలో వెలసిన సలేశ్వరం లింగమయ్య. లింగమయ్య జాతర బుధవారం నుంచి శుక్రవారం వరకూ మూడు రోజులపాటు నల్లమల్లలో లింగమయ్య జాతర నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సలేశ్వరం లింగమయ్య స్వామిని దర్శించుకోవడానికి అధికారులు మూడు రోజులు అటవీశాఖ అధికారులు అనుమతిచ్చారు .పర్యాటకులు భక్తులు అటవీశాఖ ఇబ్బందుల ప్రకారం ప్లాస్టిక్ లో వినియోగించవద్దని పెర్కొన్నారు. అడవి జంతువులకు ఇబ్బంది కలిగించే వస్తువులు వినియోగించవద్దని సూచనలిచ్చారు. కావున వివిధ రాష్ట్రాల, జిల్లాల నుండి వచ్చే భక్తులు సమయపాలనను పాటించి అధికారులకు సహకరించగలరని సూచించారు. నల్లమల్లలోని సలేశ్వరం యాత్ర ఓ సాసయాత్ర దట్టమైన అడవి ప్రాంతంలోని కొండలు గుట్టలను ఎక్కుతూ.. దిగుతూ... సాహసంతో లింగమయ్యను దర్శించుకున్నారు ఇప్పటికే ఆలయ కమిటీ నిర్వాహకులు అటవీ శాఖకు పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చారు. సలేశ్వరం





జాతరకు వచ్చే భక్తులు యాత్రికులు పర్యాటకులు అలహాబాద్ చౌరస్తా నుండి 30 కిలోమీటర్లు వాహనాల ద్వారా ప్రయాణం చేయవచ్చు వాహనాలకు పార్కింగ్ స్థలము ఏర్పాటు చేస్తారు. జాతర సందర్భంగా మాత్రమే మూడు రోజులు అనుమతి ఇస్తారు తర్వాత అక్కడికి పోవడానికి అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వరు. అక్కడ నుంచి కేవలం కాలినడకన 5 కిలోమీటర్లు కొండలు ఎక్కుతూ దిగుతూ రాళ్లరప్పల మధ్యన చెట్ల సహకారంతో ప్రయాణించవలసి ఉంటుంది. పారే సెలయేరు చప్పట్లు కోకిల రాగాలు,అటవీ జంతువుల పరుగులు,కృష్ణా జింకల చెంగులాటలు, పర్యాటకులను సలేశ్వరం వచ్చే భక్తులను ఆకర్షిస్తాయి. జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతి మిగులుతుంది.

వృధాగా రైతు వేదికలు ?

- అడవిలో రైతు వేదిక భవనాలు
- రైతులకు సూచనలు సలహాలు ఎక్కడ.
- రైతువేదికల్లో రైతులకు సమాచారం



నవ తెలంగాణ- బాలానగర్

రైతుల కోసం ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదిక భవనాలను ఒక్కొక్క భవనానికి 22 లక్షలు మంజూరయ్యాయి. ఆగమేఘాల మీద నిర్మించారు. నిర్మించిన భవనాలలో ఒక్కనాడు కూడా మీటింగ్ అయిన పాపాన పోలేదు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీల గాను ఆరు రైతువేదిక భవనాలు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మండల పరిధిలోని బాలానగర్. ఉదిత్యాల. మోతీ గనాపూర్. పెద్ద రేవెల్లి. చిన్న రేవెల్లి. కేతిరెడ్డి పల్లి గ్రామాలలో ప్రారంభించారు. ఇప్పటివరకు రైతులను రైతు వేదిక భవనాలకు పిలిచి మీటింగ్లు పెట్టిన పాపాన పోలేదు ప్రారంభమైనప్పుడు తెలుసుకున్న భవనాలు నేటికీ మూతపడే ఉన్నాయి. ఇటీవల రెండుసార్లు కేతిరెడ్డిపల్లి రైతు వేదిక భవనంలో దొంగలు పడి ఫర్నిచర్ ఫ్యాన్లను గుర్తుతెలియని దొంగలు దొంగిలించారు. రైతులు మండల కార్యాలయావరణంలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
బుధవారం 5 ఏప్రిల్ 2023

రూ.11.10 కోట్లతో తండాలకు బీటీ రోడ్లు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి

వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని పలు మండలాలు, గ్రామాలు, తండాలకు అనుసంధానం చేస్తూ బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 11.10 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి మండలం వెల్టూరు నుంచి మోజెర్లకు రూ.356.25లక్షలతో 4.75 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఖిల్లాఘణపురం మండలం కోతులకుంటతండా నుంచివీరాయపల్లికి రూ.112.50 లక్షలతో కిలోమీరున్నర రహదారి ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. శ్రీరంగాపురం మండలం తాటిపాముల నుంచి తాటిపాముల తండాకు రూ.202.50 లక్షలతో 2.70 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పెబ్బేరు మండలం తోమాలపల్లి నుంచి కంచిరావుపల్లి తండాకు రూ.345 లక్షలతో 4.60 కిలోమీటర్ల రహదారి ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. వనపర్తి మండలం రాజాపేట నుంచి బనెగాని తండాకు రూ.93.75 లక్షలతో 1.25 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజన ఆవాసాలకు వసతుల కల్పన కింద రహదారుల మంజూరు చేనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు వీపనగండ్లలో ధూం.. దాం

వీపనగండ్ల: మహనీయుల జయంతి, జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలో ధూం..దాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాబుజగ్జీవన్‌రాం విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్, తెలంగాణ దండోరా తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాముమంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీపనగండ్లలో సాయ ంత్రం 4గంటలకు విపనగండ్లలో మహనీయుల విగ్రహాల వద్ద ధూం దాం.. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాబు జగ్జీవన్‌రాం భారతదేశపు ప్రధాన మంత్రిగా, ఎమ్మె ల్యేగా ఎన్నికై 30ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేసి చట్టాలను అమలు చేశారన్నారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ధూంధాం కార్యక్రమంలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చలో ఢిల్లీకి తరలిన నాయకులు



నవతెలంగాణ - వనపర్తి

సీఐటీయూ , తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ, చలో ఢిల్లీ కార్యక్రమానికి వనపర్తి జిల్లా నాయకులు మంగళవారం బయలుదేరారు. బస్సులు, ట్రైన్లలోసీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు బయలుదేరినట్లు సీఐటీయూజిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్లమెంటు ఎదుట బుధవారం భారీ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో లక్షలాది మంది కార్మికులు రైతులు, కూలీలు పాల్గొంటారన్నారు. వనపర్తి జిల్లా నుంచి ఇప్పటికే రైళ్లకు 200 మంది సోమవారం బయలుదేరినట్లు పేర్కొన్నారు. బుధవారం 4గంటలకు దిగుతారన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు వనపర్తి నుంచి హైదరాబాద్ బస్సుప్రయాణం చేసి అక్కడి నుంచి విమాన ప్రయాణం ద్వారా ఢిల్లీకి చేరుకొనున్నట్లు తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులు కూలీల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమానికి ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే ర్యాలీకి బయలుదేరినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువస్తే దాన్ని రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో ధర్నా చేస్తూ ఈ మూడు వ్యవసాయ నల్లచట్టాలను వెనక్కి తీసుకోవాలి అని రైతులు దాదాపు 14 నెలలపాటు దాదాపు రైతులు 670 మంది చనిపోయిన తినడానికి తిండి లేక.. తాగడానికి నీళ్ల లేక..అక్కడ నీటి ట్యాంకర్లు రాకుండా రోడ్లకు మేకులు కొట్టి ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఈ ధర్నా కార్యక్రమాన్ని మేము విరమించే ప్రసక్తి లేదని రైతులు బీస్మించుకొని కూర్చున్నటైంలో అప్పుడు నరేంద్ర మోదీ దిగి వచ్చి ఈ మూడు నల్ల చట్టాలు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉంటే వెనక్కి తీసుకుంటానని చెప్పి ఇప్పటివరకు పార్లమెంటులో అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు 200రోజులపని కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలన్నారు.ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని పార్లమెంట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. చలో ఢిల్లీకి తరలిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లాఅధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపా ధ్యక్షులు నిక్సన్, జిల్లా కోశాధికారి శారద, జిల్లా సహాయ కార్యదర్శి గోపా లకృష్ణ, శ్రీహరి,ఆర్.ఎన్. రమేష్ , రాము జిల్లా నాయకులు నారాయణమ్మ, బుచ్చమ్మ వనపర్తి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి వెళ్తున్న జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి ఎండీ మహబూబ్ బాషా, పరమేష్ , పడిగన్న, కృష్ణయ్య , సాయిలు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు గడువుపెంపు

వనపర్తి : తెలంగాణ ప్రభుత్వం ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు జారీ చేసిన జీవో 58, 59లలో ప్రకటించిన స్థలాల క్రమబద్ధీకరణకు ఆక్రమణ తేదీని 2.6.2014. నుంచి 2. 6. 2020.కి జీవో ఎంఎస్ నంబర్ 29 ద్వారా సవరణ చేసి మీ సేవ ద్వారా దరఖాస్తులను కోరుతున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 30వ తేదీని తుది గడవుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. అర్హులు మీసేవ ద్వారా దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఘనంగా కోదండరామస్వామి కల్యాణం



ఆత్మకూరు : మండలంలోని వీరరాఘవపురం గ్రామంలో కోదండ రామస్వామి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. మధ్యాహ్నం కావాలి గోవిందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి ,ఉపసర్పంచ్ శారద నరేష్, ముఖ్య అతిథులు మల్లు జగదీశ్వర్ రెడ్డి , రేచింతలసింగల్ విండో చైర్మన్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఆత్మకూరు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ ,ఆరేపల్లి సర్పంచ్ అనసూయ యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత ..



ఆత్మకూర్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లక్ష యాభై వేల విలువ జేసే చెక్కును మదనపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన రాములు తండ్రి చిన్నస్వామి కుటుంబ సభ్యులకు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. రాములు, హైదరాబాదులోని పంజాగుట్ట లోనే నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

బ్రోకర్ దిష్టిబొమ్మ దహనం



పెబ్బేరు : రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, రెవెన్యూ శాఖకు బ్రోకర్‌గా పని చేస్తున్న గ్రామ బ్రోకర్ దిష్టిబొమ్మను గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు, అఖిలపక్షం నాయకులు మంగళవారం దహనం చేశారు. మండలంలోని గుమ్మడంగ్రామంలో పెద్దసంఖ్యలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరి సర్వే నెంబర్ 197, 198 లను గ్రామకంఠంగా ఉన్న భూములను కొందరు వ్యక్తుల పైన పట్టా భూములుగా మార్చి ధరణీలో పాస్ పుస్తకాలను రావడానికి కారణమైన వ్యక్తి దిష్టిబొమ్మను దహ నం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ, అఖిలపక్షం కన్వీనర్ మహే ందర్, మాజీ ఎంపీ టీసీ కురుమన్న, హరిబాబు, వెంకట్రామరెడ్డి, నిరంజన్, గుడిసె శాంతయ్య, చిన్న ఆంజనేయులు, పెద్దలక్ష్మయ్య, బీచుపల్లి నాయుడు, నరసింహనాయుడు, పాలెం వీరస్వామి, వడ్డే నరసింహ, చిన్న రాముడు, పెద్దఎత్తున గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న సెంటర్లలో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరీక్షల అధికారులకు ఆదేశించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని అనూస్ స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సదుపాయాల గురించి ఆరా తీశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వెంటనే అద్దాలు కూడా అందజేస్తారని తెలిపారు. కంటి వెలుగు ఈ నెల 24వరకు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, తాహసీల్దార్ బాల్‌రెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, సర్పంచ్ రావుల సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, ఉప సర్పంచ్ వడ్డే రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయన, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, వార్డు సభ్యులు రవీందర్‌గౌడ్, ధనుష్, సాయిలు, గిరన్న, నాయకులు రావుల గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, పెద్ద కుర్మయ్య, జంగిడి రాజు, గోవర్దన్, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు ప్రారంభం..

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 12,15వ వార్డులో రాజనగరంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్, డీఎం హెచ్ ఓ శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి, కౌన్సిలర్ అలివేలు గోపాల్‌లు కంటివెలుగు శిబిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ అంధత్వం నివారణకు కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ట్లు తెలిపారు. కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.18 సంవత్సరాలకు పైబడిన వారందరికీ ఉచి తంగా కంటి పరీక్షలు, అద్దాలు, చికిత్స సైతం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్ , గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్ నాగన్న, మాజీ ఎంపీటీసీ విజయమ్మ ,రామచంద్రయ్య , వార్డు కౌన్సిలర్ బండారు కృష్ణ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ విభూది నారాయణ ,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డి దానెల్, సురేందర్, సయ్యద్ ఇంతియాజ్ ఆర్ పి జయమ్మ, సురేష్ ,వజ్రమ్మ ,శ్రావణి ,వైద్య సిబ్బంది డాక్టర్లు నర్సులుపాల్గొన్నారు.



వనపర్తిలో..



వనపర్తిరూరల్‌లో..



కొత్తకోటలో..

పునరావాస సమస్యలు పరిష్కరించుకుందాం : కలెక్టర్



కొత్తకోట : ఎన్నో ఏండ్లుగా పెండింగులో ఉన్న పునరావాస సమస్యలను అందరి సమక్షంలో పరిష్కరించుకుందామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి పునరావాస కేంద్రం, శంకర సముద్ర రిజర్వాయర్, మిగిలిపోయిన కట్టను పరిశీలించారు. ముందుగా పునరావాస కేంద్రంలో మౌలిక వసతులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ లెవెల్ మట్టి నింపాలని, ఇతరత్రా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మిగిలిపోయిన కట్టను పరిశీలించారు. కట్టపనులు ప్రారంభించాలంటే ఇక్కడ ఉన్న ఇండ్లను ఖాళీ చేయించాలని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు.వర్షాకాలంలో చెరువు నీళ్ల లోకి వస్తున్నాయని వెంటనే మా సమస్యలను పరిష్కరించి పునరావాస కేంద్రంలో నివాసం కల్పించాలని బాధితులు కలెక్టర్‌కు ఆవేదనను వెల్లిబుచ్చారు. ఆతర్వాత శంకర సముద్ర రిజర్వాయర్‌ను పరిశీలించారు. రిజర్వాయర్ కింద ఎంత ఆయకట్టు ఉంది.. వాటర్ కెపాసిటీ ఎంత అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. తొందర్లో గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించి మీ సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ముందుకు వెల్దామని పునరావస బాధితులకు భరోసాని ఇచ్చారు. కానాయపల్లి పునరావాస కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను ఈ ఏడాది అభ్యసించడానికి విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామ నాయకులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి కలెక్టర్ కు విన్నవించారు. ప్రస్తుతం ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థలో చేరిందని విద్యార్థులకు ప్రాణ భయం ఉందని వెంటనే ఇక్కడ నుంచి పాఠశాలను తరలించాలని కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ ఏడాది విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించి కొత్త పాఠశాలలో విద్యను ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, తాహసీల్దార్ బాల్ రెడ్డి, పామపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ వడ్డే రాములు, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు పాల్గొన్నారు.

వివిధ కార్యక్రమాల్లో కలెక్టర్



ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో వివిధ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని అమరచింత రోడ్డులో గల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అమరచింత పట్టణంలోని మండల తాహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అమరచింత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పరచాలని వినతి పత్రం అందజేశారు. అలాగే ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డును నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కమిషనర్, అధికారులతో చర్చించి పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు .రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు .వైద్య సిబ్బంది కే. సీట్ , రిజిస్టర్లను నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. వైద్యశాలలో మొత్తం సిబ్బంది వివరాలు అడిగి అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీ లించారు. ఎంతమంది విధుల్లో ఉంటున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకుని పరిశీలించారు. డెలివరీలు ఎన్ని అవుతున్నాయి, తక్కువ కావడంపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ,చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు వహీదా ఫాతిమా బేగం, వైద్య సిబ్బంది మెర్సీ ,విజయలక్ష్మి, నారాయణ, పట్టణంలోని కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యానాయక్



పానగల్ : ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజనబృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని అన్నారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో ఎలాంటి వసతులు కల్పించకపోవడంతో ఎండలో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నార న్నారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో టెంటు, నీటి వసతులు కల్పిం చాలని చట్టంలో ఉన్నప్పటికీ అధికారులు అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలకు పనిచేసే ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు 100 రోజుల పాటు పని కల్పించి, రోజు వారీగా రూ. 500లు కూలి చెల్లిం చాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, గ్రామకార్యదర్శి నర్మదా, ఫీల్డ్‌అసిస్టెంట్ సోమ్లా నాయక్, ఉపసర్పంచ్ బుజ్జమ్మ , ఎస్ఎంసీ చైర్మన్ బాబు నాయక్, మహిళా సమైక్య అధ్యక్షురాలు చిట్టెమ్మ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వీపనగండ్ల : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామన్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని గోవర్ధనగిరిలో ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సెల్ ఫోన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతాలో డబ్బులు పడలేదని చెప్పి చేస్తామని.. చెప్పి ఓటిపి నెంబర్ మీ వివరాలు అడిగి తెలుసుకుంటారని తెలిపారు. వివరాలు ఇస్తే నీ ఖాతాలో ఉన్న డబ్బు వారు డ్రా చేసుకోవడం జరుగుతుందని వివరించారు. దీంతో రైతులు, ప్రజలు మోసపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనబడిన పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలను సజావుగా నిర్వహించాలి

వీపనగండ్ల : పది పరీక్షలను సజావుగా నిర్వహించాలని డీఈఓ రవీందర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉ న్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని డీఈవో పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, వసతుల ఏర్పాట్లపై ఆరా తీశారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురాకుండా చూడాలని , అర్హత లేని, అను మతి లేని వారిని ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాల్లోకి అనుమతించకూడదని పోలీ సులకు సూచించారు.నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించాలని సూచించారు.

బార్ అసోసియేషన్ లైబ్రరీసెక్రటరీగా కృష్ణ



కొత్తకోట : వనపర్తి జిల్లా న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎలక్షన్‌లో ఏకగ్రీవంగా లైబ్రరీ సెక్రటరీగా న్యాయవాది మునగారి కృష్ణ ఎన్నికయ్యారు.అందుకు సంబంధించిన నియామకపత్రం ఎలక్షన్ కమిషన్ సభ్యుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన బార్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియమ, నిబంధనలకు కట్టుబడి అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలి



వీపనగండ్ల : లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని ఎంపీడీవో కథలప్ప అన్నారు. మండలంలోని సంపత్‌రావుపల్లిలో నర్సరీని పరిశీలించారు .నర్సరీలో లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని, మొక్కలు పెరగడానికి వర్మీ కంపోస్ట్ జీవామృతం ఉపయోగించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఎంపీడీవో వెంబడి పంచాయతీ కార్యదర్శి రాజాబాబు, తదితరులు ఉన్నారు.

పాఠశాలలో ఇంగ్లీష్ ఫేర్ ప్రోగ్రాం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో శ్రీచక్ర టాలెంట్ స్కూల్‌లో మంగళవారం సీఎఫ్ఈ ఎల్ ఇంగ్లీష్ ఫెర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వార్డు కౌన్సిలర్ ఏర్పుల లక్ష్మి రవికుమార్ యాదవ్, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడి విద్యార్థుల ప్రదర్శనను ప్రతి తరగతి గదిని సందర్శించారు. వెల్కమ్ టు సీపీఎల్ ఇంగ్లీష్ ఫెర్‌లో.. ఎఫ్ఎం రేడియో, ఇండిగో ఎయిర్ వేస్, జెట్ ఎయిర్ వేస్ బోర్డు పాసులపై వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు చూడడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్ , టీచర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 5 ఏప్రిల్ 2023

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోడేరు

మండల స్థాయిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దురెడ్డి రఘువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని సింగయిపల్లిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాను సారం త్వరలోనే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ తేదీలను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శివుడు, పార్టీ మండల నాయకులు తిరుపతి రెడ్డి, రేపల్లె బాలయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

• జిల్లా జడ్జి డి రాజేష్‌బాబు



నవతెలంగాణ- కందనూలు

ప్రస్తుత జీవన శైలిలో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మంచి ఆహారంతో పాటు ప్రతి రోజూ వ్యాయా మం చేయడం తప్పనిసరి చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్‌బాబు అన్నారు. ఈ నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మంగళవారం ఉదయం పట్టణంలోని కేసరి సముద్రం ట్యాంకుబండ్‌పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మంచి ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి వైద్యఆరోగ్యశాఖ ప్రజలకు మంచి ఆహారాన్ని తీసుకుంటు, ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగ వ్యాయామాలపై నిర్వహించేలా విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఆసక్తి, బాధ్యత, సంకల్పం కలిగి మంచి జీవన శైలితో సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాల్లో మార్పులు చేసుకోవడం ఆవశ్యకత ప్రస్తుత సమాజంలో చాలా అవసరం ఉందన్నారు. డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, హాజరైన వైద్యులు పలు రకాల ఆరోగ్య సమస్యలు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి సబిత, డీఎంహెచ్వో సుధాకర్‌లాల్, న్యాయవాది మధుసూదన్‌రావు, బార్ అసోసియేషన్ జర్నల్ సెక్రెటరీ ఏ. పర్వత్ రెడ్డి, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యావాదులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి: బీఎస్ఎఫ్

కందనూలు: బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మంగళవారం మాట్లాడుతూ వికారాబాద్ జిల్ల తాండూర్‌లో సోమవారం పదో తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రం ఉదయం9 గంటల 37 నిమిషాలకే వా ట్సప్ ద్వారా వివిధ గ్రూప్లలో చెక్కర్లుకొట్టడంపై సమగ్రవిచారణ జరిపించాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేపర్ లీకేజీకి కారణమైన నిందితులను వెంటనే ఈ ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని, ప్రజాసంఘాతలు కలుపుకొని ఉద్యమాలను ఉదృతం చేస్తామన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మల్దకల్ : మండలం కేంద్రంలోని సవారమ్మ అవ్వ దేవర సందర్భంగా అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, ఆలయ చైర్మన్ ప్రహల్లాద రావు, వైస్ ఎంపీపీ వీరన్న సర్పంచ్ యాకోబు, మండలం అధ్యక్షుడు వెంకటన్నపాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ- వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్ ఎల్లేటి సరిత అన్నారు. మంగళవారం మండలంలోని సర్వారెడ్డిపల్లిలో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అంద రహిత నివారణ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లయ్య, లాలు యాదవ్, డాక్టర్ హరికుమార్, సీహెచ్‌వో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, డీఈవో రాకేష్, ఏఎన్ఎంలు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు మధ్య పదో తరగతి పరీక్షలు

మల్దకల్: పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర సోమవారం విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని చెప్పడంతో అందరూ ముందుగానే వచ్చి పరీక్షలకు హాజరవుతున్నారు.

గులాబీ జెండాతోనే జీవితాల్లో వెలుగులు

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ధరూర్ : గులాబీ జెండా తోనే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మండలం చింతరేవుల చౌరస్తాలో కొనసాగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు డోలు మేళా తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు , వైస్ ఎంపీపీ ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. చింతరేవుల గ్రామ నాయకులు ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కేసీఆర్ నేతృత్వంలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రైతులకు పెట్టుబడి రైతుబంధు, 24 గంటల కరెంటు, ఫర్టిలైజర్, రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటినందిస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ, ఎంపీపీ నజూమన్నీసాబేగం, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు.



జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ పి.ఉదయ కుమార్



నవతెలంగాణ- కందనూలు

ఈ నెల 5నుంచి 7వవరకు జరిగే సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, ఇతర జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా రాత్రిపూట నడిచే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సారి జాతరకు ఏప్రిల్ 5 నుంచి 7వ తేదీ వరకు 3రోజుల పాటు భక్తులను అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఫారహాబాద్ నుంచి లోపలికి అనుమతించడం జరుగుతుందని ఆ తర్వాత ఎట్టి పరిస్థిలో అడవిలోపలికి అనుమతించరని తెలియజేశారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రమాద వశాత్తు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అటవీ శాఖ సిబ్బందితో కలిసి పోలీస్‌శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా అనుకోకుండా ఘటనలు జరుగుతే అప్పటికప్పుడే తరలించేందుకు ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎఫ్‌వో రోహిత్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్‌ప్రకాష్, ఆర్‌డీవో పాండునాయక్, జిల్లా ఇమినేషన్ అధికారి రవినాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్ రావు, డీఎస్పీ కృష్ణకిషోర్, ఆర్టీసీ డీఎం ధర్మసింగ్, ఆర్టీసీ డీఎం రాజశేఖర్, అచ్చంపేట తాసిల్దార్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

• రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- కందనూలు

పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు గత 15రోజుల నుంచి చర్యలు తీసుకుంటున్నప్పటికిని రెండు రోజుల నుండి ప్రశ్న పత్రం లీకేజ్, కాపీయింగ్ సంఘటనలు జరగడం సరైనవి కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం సా యంత్రం కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారు లు, మంత్రులు సై తం పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్‌తో లోపలికి వెళ్లడా నికి వీలు లేదని ఆదేశించారు. చీఫ్ సూపరిండెంట్, ఇన్విజిలేటర్, మేనే జ్మెంట్ ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేసి సెల్‌ఫోన్ లేకుండా మాత్రమే లోపలికి పంపే బాధ్యత పోలీస్ శాఖ తీసుకోవాలని సూచించారు. ప్ర తిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని లేదంటే ఇన్విజిలేటర్ల పై చర్యలు తప్పవన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా కొనసాగుతున్నాయన్నారు. ఏ ఒక్కరికి పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ తీసుకెళ్ల కుండా ఆదేశాలు జా రీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు డీఈవో పోస్టల్, పోలీస్, రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అనంతరం చీఫ్ సూపరిండెంట్లు, డిపార్మెంట్లు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించాలని, పోలీస్ శాఖకు స్పష్ట మైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు ఎస్పీని ఆదేశించారు. ఈ వీడియో కా న్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఈవో గో విందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పెంచిన వేతనాలను అమలు చేయాలి



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ కార్మికుల వేతనాల్లో భారీ కోతలు పెడుతూ పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్న సంబంధిత కాం ట్రాక్టర్ లపై చర్య తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవికి కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడు తూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలు 9 నెలలుగా అమలవుతున్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాత్రం టెండర్ పాలసీకి గ్రహణం పట్టిందని ఆరోపించారు. టెండర్‌కు సంబంధం లేకుండా కనీసం కార్మికులకు పెరిగిన వేతనాలు అయిన అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల కార్మికులు అజ్మీర, గౌరమ్మ, సంతోషి, రేణుక, బి మణెమ్మ, వెంకటమ్మ, వై అలివేల, కే మణెమ్మ ఖురాన్ బి, అలివెలమ్మ అన్న పూర్ణ, శ్వేత, రాణి, నాగేశ్వరమ్మ ఇటి క్యాల రేణుక, అరుణ, రేణుక పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెరగాలి : కలెక్టర్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులకు మొదటి త్రైమాసికంలోనే ఏఎన్సీసీ చెకప్, పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దామరగిద్ద, ఉట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ రెండు ప్రాథమిక కేంద్రాలు ఏఎన్సి చెకప్ ప్రసవాల సంఖ్యలో చాలా వెనుకబడి ఉందని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్‌పల్లి, వితలాపూర్, ఉట్కూరు మండల పరిధిలోని పులిమామిడి బిజ్వార్ గ్రామాల్లో కొంతమంది గర్భిణులు మొదటి ఏఎన్సీలు కాకుండా 2వ, 3వ ఏఎన్సీ నమోదు ఇలా జరుగుతున్నాయని సూ పర్వై జర్లను, మెడికల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ పరిధిలో బర్త్ ప్లానింగ్ ప్రకారం ప్రాథమికఆరోగ్యకేంద్రంలో ప్రసవాలు జరగాలని లేకుంటే చర్య లు తప్పవని హెచ్చరించారు. గర్భిణులకు, కిశోర బాలికలకు ఇస్తున్న ఐరన్ మాత్రలు బాధితులు తింటున్నట్లు ఎలా నిర్ధారణ చేసుకుంటున్నారని ప్రశ్నిం చారు. ప్రతి బాధిత మహిళలకు ఏఎన్ఎం దగ్గరుండి తినిపిస్తున్నారా ఒకవేళ క్ర మం తప్పకుండా మాత్రలు తీసుకుంటే రక్తహీనత శాతం ఎందుకు తగ్గడం లేదని ప్రశ్నించారు. ప్రతినెల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మాత్రలు అందిం చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ్ మనోహర్‌రావు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



కఠినంగా శిక్షించాలి: కేవీపీఎస్

తెలకపల్లి : మున్ననూరులో మార్చి 6న గురుకుల పాఠశాలలో మృతి చెం దిన నిఖిత మరణాన్ని కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని నాగర్ కర్నూ ల్ జిల్లా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశరాములు డిమాండ్ చేశా రు. మండల కేంద్రంలోని చైతన్య భారతి స్కూల్ ఆవరణంలో మం గళవారం సాయంత్రం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం అంతటి కాశన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరై మాట్లా డుతూ.. నిఖితది ముమ్మాటికీ హత్యే కానీ ఆత్మహత్య కాదన్నారు. విద్యార్థిని నిఖిత కుటుంబానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలు లేవని అలాంటప్పుడు తనంతట తాను ఆత్మహత్య ఎలా చేసుకుంటుందన్నారు. నిఖిత హత్యను సమగ్రంగా విచారించి హత్యకు కారకులైన వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, హనుమంతు సహాయ కార్యదర్శి బత్తిని రాజు, మండల అధ్యక్షుడు కొంగరి కాషన్న, మండల సహాయ కార్యదర్శి జగదీష్‌బాబు, సభ్యులు బండారి హుస్సేన్, హన్మంతు వివిధ మండలాల అధ్యక్షులుకార్యదర్శులు జగన్, వెంకటయ్య పాల్గొన్నారు.



అర్హులను ఎంపిక చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ- ధరూర్

రెండో విడతగొర్రెల పంపిణీ కార్యక్రమానికి గతంలో ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితాను మరొకసారి విచారించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికా రులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశంహాలులో తహసిల్దారులు, ఎంపీడీవోలు, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పంపిణీ చేసిందని, గద్వాల జిల్లాలో 22వేల మందిని గతంలో ఎంపిక చేసి సగం మందికి గొర్రెల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన సగం మంది లబ్దిదారులకు 2017లో తయారుచేసిన లబ్దిదారుల జాబితాను మళ్లీ రి వెరిఫికేషన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఫార్మాట్లో పొందుపరిచిన వివరాల ప్రకారంగా లబ్దిదారుని ఎంపిక జరగాలని తెలిపారు. అనంతరం పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల గురించి మాట్లాడుతూ వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు పట్టాలని ఆదేశించారు. అదేవిధంగా అదేవిధంగా ఇసుక రవాణా సక్రమంగా జరుగుతున్నదా లేదా అధికారులు తప్పని సరిగా తనిఖీలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కల్లెక్టరేట్ సమావేశం హాలులో తాసిల్దారులతో సమావేశం నిర్వహించారు. మండలాలో ట్రాక్టర్ లోడ్‌తో ఇసుక కనిపిస్తే సీజ్ చేయాలన్నారు. ఆన్లైన్ పద్ధతి ద్వారా ఎక్కడెక్కడ సరఫరా అవుతున్నదో విచారించాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో ఎక్కడి నుండి ఇసుక వస్తున్నదో పూర్తిగా వివరాలు తెలుసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో భారత్ మాల రహదారి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూములు కోల్పోయిన రైతుల నష్టపరిహారం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. గతంలో ఇళ్ల స్థలాల పంపిణీకి స్వీకరించిన స్థలాల లోకేషన్ స్కెచ్ మ్యాపులు తయారు చేసి జియో కోఆర్డినేసన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు, ఆర్‌డీవో రాములు, విజయరమరాజు, ఇరిగేషన్ రహీముద్దిన్, శ్రీనివాసులు, అన్ని మండలాల, తాసిల్దారులు పాల్గొన్నారు.



ఆహారపు అలవాట్లే ఆరోగ్యానికి మూలం

• సీనియర్ సివిల్ జడ్జి కుమారస్వామి

కల్వకుర్తి: మనం ప్రతిరోజు తీసుకునే ఆహారపు అలవాట్లే ఆరోగ్యానికి మూలమని కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి కుమారస్వామి అన్నారు. మంగళవారం పట్ట ణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ల చేత పలు రకాల పరీక్షలు చేయిం చుకున్నారు. ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ మానేసి పండ్లు కూరగాయలపై దృష్టి సారిస్తే ఆరోగ్యం అన్ని విధాల బాగుంటుందని అన్నారు. ఆరోగ్యం బాగుంటేనే మన జీవితం సవ్యంగా కొనసాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు వెంకట గౌడు, చింతం కృష్ణయ్య, మెజిస్ట్రేట్ చార్లెస్ బాబు, కోర్టు సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో .. కలెక్టర్, ఎస్పీ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పదో తరగతి పరీక్షలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. గత 15 రోజుల నుండి 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నప్పటికిని రెండు రోజుల నుండి ప్రశ్నాపత్రం లీకేజీలు, కాపీయింగ్ సంఘటనలు జరగటం సరైనది కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలని మంగళవారం కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, మంత్రులు సైతం పరీక్ష కేంద్రాలలోనికి సెల్ఫోన్లు తీసుకు వెళ్ళడానికి వీలులేదని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, మేనేజ్మెంట్ ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేసి సెల్ఫోన్ లేకుండా మాత్రమేలోనికి పంపే బాధ్యత పోలీస్ శాఖ తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లా డుతూ పేట జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా కొనసాగుతున్నాయని ఏ ఒక్కరు పరీక్ష కేంద్రంలో సెల్ఫోన్ తీసుకు పోవడానికి వీలు లేదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి పోలీస్ బందో బస్తుతో పాటు 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా ఎస్పీఎన్. వెంకటేశ్వర్లు, డీఈవో లియాకతలి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి: సీపీఎం

నవతెలంగాణ- ధరూర్

భూమి సర్వే నెంబర్ సరిచేసి పట్టాదారు పాసు బుక్కులు కొత్తవి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆనాటి నుండి రైతులం తా ఆ భూమిని సాగు చేసుకుంటూ కాస్తులో ఉన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రెవెన్యూ అధికారులు ఆ భూమిని సర్వే చేయగా రైతులు సాగు చేస్తున్న భూములు సర్వేనెంబర్ 218 లో లేవని రాయపురం శివారు సర్వే నెంబర్ 87లో మరియు గట్టు శివారు సర్వేనెంబర్ 37లో ఉన్నట్లు గుర్తించి రిపోర్ట్ ఇచ్చారు. అధికారుల తప్పిదం వల్ల కొత్త పాసుబుక్కులు లేకపోవడంతో రైతులు ప్రభుత్వం నుంచి అందాల్సిన రైతుబంధు లాంటి సహాయం ఏది అందకుండా ఇంతకాలం నష్టపోయారన్నారు. అధికారులు స్పందించి సర్వే నెంబర్ను సరిచేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామితోపాటు సీపీఎం మండల కార్యదర్శి ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా నాయకులు కర్రెప్ప, రైతులు ఎం. తిమ్మప్ప, నరసింహులు, కొల్లు తిమ్మప్ప, ఈదన్న, నరసింహులు తదితరులు ఉన్నారు.

పీడీకి వినతిపత్రం అందజేత



కందనూలు: ఏప్రిల్ 3 నుంచి 16 వరకు ఆన్లైన్ ఆఫ్ లైన్ పనులు బంద్ చేస్తామని పీడీకి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఎస్ఈఆర్‌పీ)లో గ్రామస్థాయిలో 17606 మంది వీవోఏలు (గ్రామ సంఘాల సహాయకులుగా) పని చేస్తున్నారు. గ్రామాల్లో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి సంక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రభు త్వం వీవోఏలకు కనీస వేతనం అమలు చేయాలని, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సుమతి జిల్లా నాయకులు దేవన్న రేఖా రామస్వామి, శ్రీను, సురేందర్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ- కొల్లాపూర్

మండలంలోని మొలచింతలపల్లి సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని సీపీఐ రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలనరసింహ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ గ్రామాల్లో అమలు కేంద్రాలు ఏర్పాటుచేసి పేదల ఆకలి తీర్చిన ఘనత సీపీఐకే ఉందని ఆయన తెలిపారు. అం బలికేంద్రాన్ని ఏర్పాటుచేసిన మొలచింతలపల్లి సీపీఐ గ్రామ శాఖ నాయకత్వానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, సీపీఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, సీనియర్ నాయకులు మామిడిచెట్ల వెంకటస్వామి, సర్పంచ్ రాజు, నాయకులు రాము, జంగం శివ, బాల స్వామి, మల్లయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సలేశ్వరం జాతరకు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ బస్‌స్టేషన్ నుంచి ఈ నెల 5 నుంచి 7వరకు భక్తుల రద్దీకి అనుగు ణంగా ప్రత్యేక బస్సులు నడపబడును, భక్తులు ఎవరూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా కేవలం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి లింగమయ్య కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ ధరమ్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ఉపాధిపనులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఊట్కూర్

ఉపాధి పనులు కూలీలు సద్వినియం చేసుకోవాలని బిజ్వార్ గ్రామ సర్పంచ్ సావిత్రమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్‌లో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో కూలీలతో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారుల సూ చనల మేరకు పనులు చేసి అధిక కూలీలు డబ్బులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

